# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

39 - పరలోకమునకు వెళ్ళుటనుగూర్చి యేసు చెప్పుట

(JESUS TALKS ABOUT GOING TO HEAVEN)



సమర్పించినవారు



(JESUS TALKS ABOUT GOING TO HEAVEN)

39 - పరలోకమునకు వెళ్ళుటనుగూర్చి యేసు చెప్పుట

# *39 - పరలోకమునకు వెళ్ళుటనుగూర్చి యేసు చెప్పుట*

(JESUS TALKS ABOUT GOING TO HEAVEN)

*యోహాను 14:1-4*

మన పాపముల నిమిత్తము యేసు శిలువ మరణము పొందక ముందు దినములలో, శిష్యులతో ఆయన అనేక విషయములను గూర్చి మాట్లాడెను. మనుష్యులు పట్టుకొని తనను చంపుదురని వారికి చెప్పెను. అందువలన దీనికి భయపడవద్దని వారికి యేసు చెప్పెను. దేవుడే వారిని గురించి చూచుకొనునని శిష్యులతో చెప్పెను. మూడు దినములు సమాధిలో ఉండి తరువాత తాను సజీవునిగా లేచెదనని కూడా యేసు శిష్యులతో చెప్పెను. అప్పుడు తాను దూరముగా పరలోకములో ఉన్న తన తండ్రియైన దేవుని యొద్దకు వెళ్ళుదునని చెప్పెను. అక్కడకు ఆయన వెళ్ళిన తరువాత తన వారు తనతో కూడా నిత్యము నివసించుటకు స్థలమును సిద్ధపరచుదునని చెప్పెను. ఆయనను విశ్వసించినవారందరి కొరకు ఆయన స్థలమును సిద్ధపరచును [illegible]

ప్రార్థన

ప్రియమైన ప్రభువా! మాకు చివరి గడియ వచ్చినప్పుడు ఆశీర్వదకరమైన అంతమును (పరలోక నిత్యానందము) అనుగ్రహించుము. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 12:26 "ఒకడు నన్ను సేవించినయెడల నన్ను (యేసును) వెంబడించవలెను. అప్పుడు నేను ఎక్కడ ఉందునో (పరలోకములో) అక్కడ నా సేవకుడునూ ఉండును."

# వలన పక్షులు



వేసవిలో అనగా వాతావరణము వేడిగా ఉన్న సమయములో మీరు పక్షులు ఎక్కువగా చుడగలుగుటను గమనించితిరా? చలికాలములోను మరియు మంచుకురిసే కాలములోను పక్షులు తక్కువ సంఖ్యలో ఉండుట మనము చూడగలము. ఇందుకు కారణము పక్షులు వలన వెళ్ళుటయే. (వలన అనగా చలికాలములో వెచ్చని ప్రదేశములకు వెళ్ళుట).

తాను పరలోకమునకు తిరిగి వెళ్ళుచున్నానని యేసు తన శిష్యులతో చెప్పెను. తాము కూడా పరలోకమునకు వెళ్ళిన తరువాత మాత్రమే తిరిగి శిష్యులు యేసును చూడగలరు. చల్లని ప్రాంతమును వదలి వెచ్చని ప్రాంతమునకు వెళ్ళు పక్షులవలె మనము యేసును మన రక్షకుడని నమ్మి అంగీకరించినప్పుడు మనమందరము కూడా ఈ లోకమును వదలి యేసుతో ఉండుటకు పరలోకమునకు ప్రయాణము చేయగలము.

## 'మార్గము, సత్యము, జీవము –ఈ మూడు యేసే'

14 "మీరు ఆందోళన చెందకండి. దేవుణ్ణి
నమ్మండి. నన్ను కూడా నమ్మండి. 2నా
తండ్రి యింట్లో ఎన్నో గదులున్నాయి. అలా లేక
పోయినట్లైతే మీకు చెప్పేవాణ్ణి. మీకోసం ఒక స్థలము
నేర్పాటు చేయటానికి అక్కడికి వెళ్తున్నాను. 3నేను
వెళ్ళి మీకోసం స్థలం ఏర్పాటు చేశాక తిరిగి వచ్చి
మిమ్మల్ని నాతో [9]పిలుచుకొని వెళ్తాను. నేను ఎక్కడ
ఉంటే మీరు అక్కడ ఉండటం నా ఉద్దేశ్యం. 4నేను
వెళ్ళే చోటికి వచ్చే దారి మీకు యిదివరకే తెలుసు"
అని యేసు అన్నాడు.

Translated by CLCI Bible College - Nidubrolu